క్లుప్తంగా

218 మందికి వైద్య పరీక్షలు



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పామూరు: మండలంలోని బోడవాడలో అపోలో హస్పిటల్ వారితో చుండి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొని గుండె, కిడ్నీ, ఎముకలు, నరాలు, బీపీ, షుగర్ వ్యాధులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. గోవిందు కొండారెడ్డి, మాలకొండారెడ్డి, మొగుళ్లూరి మాల్యాద్రి, దొడ్డా నాగభూషణం పాల్గొన్నారు.

చంద్రమౌళి కుటుంబ సభ్యులకు పరామర్శ



చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కదిరి

సీఎస్‌పురం: సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు మన్నెపల్లి చంద్రమౌళి గుండెపోటుతో ఇటీవల మరణించారు. చంద్రమౌళి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు ఆదివారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు.

బెల్టుషాపు నిర్వాహకుడు అరెస్టు

వెలిగండ్ల: అక్రమంగా మద్యం విక్రయించేందుకు మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. బెల్టుషాపులో మద్యం విక్రయించేందుకు వెలిగండ్ల మద్యం షాపులో 92 మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు మార్గమధ్యంలో పట్టుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరుస్తామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

- పోరాటాల నుంచి పుట్టి.. సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పాలన
- కనిగిరి గడ్డపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం
- ఎమ్మెల్యే, టీటీడీపాలక మండలి సభ్యుడు బుర్రామధుసూదన్ యాదవ్



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులు

కనిగిరి రూరల్: ప్రజా సమస్యల పోరాటాల నుంచి ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ..నేడు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఆదివారం వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగ నాయకుల రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయాలకనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్నట్లు చెప్పారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపలో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని వివరించారు. భారత దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పాలన అందిస్తూ ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో కనిగిరిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయమని, 2024లో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందచేసిన సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ వివరించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్ర శేఖర రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, అఖిల భారతవాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పెన్నా వెంకటేశ్వర్లు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పిల్లి వెంకటరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, సీహెచ్ కిషోర్, కౌన్సిలర్లు దేవరాజ్, దేవకి రాజీవ్, షఫీ ఆజాద్, శ్రీరాం సతీష్, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళీ, ఖాజా మొహిద్దీన్, అబ్రహం లింకన్, మీరావలి, మన్సూర్, సక్కా రామకృష్ణా, అరుణోధర్, ద్రోణాదుల చెంచులు, సయ్యద్ రసూల్, శ్రీహరిరెడ్డి, మాలీ యాదవ్, పండ్ల ఖాదర్, నాగూర్‌బీ, భారతీ, పారీజాన్, మాజీ ఎంపీటీసీ మందాది కష్టారెడ్డి, సర్పంచ్ నాగేంద్రారెడ్డి, ఖాజ ,కంటు గురవయ్య, తొగురు పిచ్చయ్య, చిన్ని గారి కొండలు బాలాజీ, బాలకృష్ణారెడ్డి, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పామూరు: పేదల సంక్షేమానికే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీలు రషీద్, ఏసు రత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జొన్నలగడ్డ గోవిందయ్య, చెనికల శ్రీను, బద్దిపూడి మార్కు, ఖాదర్‌బాషా, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, గుర్రం వెంకటేశ్వర్లు, షంషూర్, గడ్డం నారాయణరెడ్డి, మితికాల నారాయణ, కే.రవికిరణ్‌శర్మ, శ్రీరాం శ్రీను, పాలేటి ప్రేమ్, జి.వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, టీయుసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, డీజీపేట మాజీ ఎంపీటీసీ మితికేల గురవయ్య, బత్తుల దేవరాజు, ఇర్ల వీరాంజనేయులు, బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లెబోయిన గంగరాజు, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఏరువ వెంకటరెడ్డి, చిట్యాల నాగార్జున్‌రెడ్డి, కోటపాటి మోహన్‌రెడ్డి, టి.తిరుపతయ్య, కలుకూరి చిన్న, కొటికల లింగపూజ, జి.ఆదినారాయణరెడ్డి, వీరనారాయణరెడ్డి, చెక్కా రాము, బాలాజీ ఎం.వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పామూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



సీఎస్‌పురంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు



హనుమంతునిపాడులో కేక్ కట్ చేస్తున్న నేతలు

ప్రభుత్వ సాయం అందేలా చూస్తా



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పట్టణంలోని గార్లపేట రోడ్డులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైన మూడు కార్పెంటర్ దుకాణాల ప్రదేశాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదివారం పరిశీలించారు. అగ్ని ప్రమాద బాధితులతో ఎమ్మెల్యే మాట్లాడి ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సుమారు రూ.25 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. ప్రమాదంలో టేకు కలప, మిషన్లు, బైక్‌లు సర్వస్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల రాయితీలు, ప్రభుత్వ సాయం అందేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానన్నారు. అన్ని విధాలుగా అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కేఅబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, అఖిల భారత వాసవీ సత్రసముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి, మండల కన్వీనర్లు సుబ్బారెడ్డి, అట్లారామచంద్రారెడ్డి, కంటు గురవయ్య, జానీ, వేల్పుల వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీనివాసులు, శ్రీరాం సతీష్, చిన్ని గారి కొండలు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే బుర్రా



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం: మాజీ జెడ్పీటీసీ, భైరవకోన ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ కమ్మనేతి సుబ్బమ్మ వెంకటేశ్వర్లు కుమారుడు సతీష్‌చంద్ర, వెలిగండ్ల వైస్ ఎంపీపీ డాక్టర్ భారతితో వివాహం శనివారం రాత్రి మండలంలోని ఏ కొత్తపల్లిలో జరిగింది. వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సీఎస్‌పురం, పామూరు ఎంపిపి లు మూడమంచు వెంకటేశ్వర్లు, సంగసాని లక్ష్మీహుసేన్ రెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జున రెడ్డి, వైఎస్సార్ టీయుసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, కదిరి బాబూరావు విద్యా సంస్థల సెక్రటరీ కదిరి పార్థసారథి, నేతలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పామూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జోనల్ ఆఫీసర్ బి.రవి, తహసీల్దార్ బీఆర్‌ఎల్‌వీ ప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఎన్నికల విధులకు ఒక ఎస్సై, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 10 మంది కానిస్టేబుళ్లు, ఐదుగురు హోంగార్డులతో భద్రత కల్పించారు.

వెలిగండ్ల: ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ సి. నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలన్నారు.

పీసీపల్లి: స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు దిశ డీఎస్పీ పల్లపురాజు తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. డీఎస్పీ వెంట ఎస్సై నాగేశ్వరరావు ఉన్నారు.



పామూరులో సిబ్బందికి సూచనలిస్తున్న జోనల్ ఆఫీసర్



పీసీపల్లిలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ పల్లపురాజు



సిబ్బందికి సూచనలిస్తున్న జేసీ

సీఎస్‌పురం: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ ఏ బాలకిషోర్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆదివారం తహసీల్దార్ బాలకిషోర్, ఎస్సై అనీల్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాలకిషోర్ మాట్లాడుతూ మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 978 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 46 మంది ఉన్నట్లు చెప్పారు. పోలింగ్ బూత్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై అనీల్‌కుమార్ తెలిపారు.

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. తహసీల్దార్ హరిబాబు మాట్లాడుతూ పట్టభద్రులు 632 మంది, ఉపాధ్యాయులు 21 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

కనిగిరి రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. ఈ మేరకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఎన్నిల సామగ్రిని అధికారులకు అందచేశారు. పోలింగ్ నిర్వహణ తీరుపై ఆయా శాఖల ఉన్నతాధికారులు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, తగు సూచనలు జాగ్రత్తలు ఇచ్చారు. కనిగిరి సబ్ డివిజన్‌లోని 13 మండలాల్లో 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 13 పోలింగ్ కేంద్రాలున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 10,401 మంది పట్టభద్రులు, 748 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈమేరకు జేసీ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, ఆర్డీఓ సందీప్ కుమార్‌లు ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



కొండపిలో బ్యాలెట్ బాక్సులను పరిశీలిస్తున్న ఏఈఆర్‌ఓ నరసింగారావు



పోలీస్ సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్

కొండపి: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏఈఆర్‌ఓ టి.నరసింగరావు ఆదివారం తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పట్టభద్రులకు సంబంధించి 49, 49ఏ బూత్‌లు, టీచర్లకు సంబంధించి 27వ నంబర్ బూత్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒంగోలు ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు మరో 50 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్ల వద్ద సిబ్బందికి డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్ తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.



టంగుటూరులో క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా, ఈఓఆర్డీ జగదీష్‌బాబు

- సింగరాయకొండ: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అన్ని ఏర్పాట్లు చేశామని తహసీల్దార్ ఉష తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లకు బూత్ 40, పట్టభద్రుల ఓటర్లకు 84, 85, 86 బూత్‌లను కేటాయించినట్లు వివరించారు. దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవటానకి వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.
- టంగుటూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. టంగుటూరు పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబుతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఓటర్లకు గుర్తింపు కార్డు ఉంటేనే అనుమతిస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దాం

- వరికూటి అశోక్‌బాబు



సింగరాయకొండలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: రానున్న ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగరేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ లాంటివని, 400 ఓట్లకు పైగా మెజారిటీ సాధిస్తే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండపిలో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లను రప్పించేందుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, కొండపి ఏఎంసీ వైస్ చైర్మన్ మాలె రంగారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ సలీం , పాకనాటి సుబ్బారెడ్డి, రాయి రమేష్, శ్రీహరిరెడ్డి, గౌరవరపు నాగేశ్వరరెడ్డి, ఏఎల్ కుమార్, పఠాన్ రియాజ్, శైలజ, యన్నాబత్తిన కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

- టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకటరావు, సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, గొల్లపూడి సునీత, కొండపి ఏఎంసీ డైరెకర్లు టంగుటూరి రామకృష్ణ, కొమ్ము సురేంద్ర, వాకా బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు ప్రభుదాసు, బొడ్డు వాసంతి, శిఖా నిర్మల, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- కొండపి: వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు కృషి చేయాలని పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య సూచించారు. ఆదివారం రాత్రి స్థానిక కామేపల్లి రోడ్డులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి డాక్టర్ వెంకయ్య కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డపాటి అరుణ, కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర, బొక్కిసం సుబ్బారావు, కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్ ప్రభావతి, మర్రిపూడి మండల కన్వీనర్ బోదా రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్యతోపాటు ఆరు మండలాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొండపిలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ వెంకయ్య

వరిగడ్డి దగ్ధం

జరుగుమల్లి(సింగరాయకొండ): ట్రాక్టరులో తరలిస్తున్న వరిగడ్డికి ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైన సంఘటన ఆదివారం జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు గ్రామ పంచాయతీ సమీపంలో చోటుచేసుకుంది. టంగుటూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కథనం ప్రకారం.. చిర్రికూరపాడు సమీపంలో వరిగడ్డి కొనుగోలు చేసి కొండపి ప్రాంతానికి ట్రాక్టరులో తరలిస్తుండగా ప్రమాదం సంభవించిందన్నారు. రూ.18 వేల నష్టం వాటిల్లినట్లు రైతు పి.పున్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డిని ట్రక్కు నుంచి కింద పడేయడంతో ట్రాక్టరుకు నష్టం వాటిల్లలేదు. సకాలంలో వచ్చి మంటలు ఆర్పామని ఎస్సై ఎ.రమణారెడ్డి తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, సిబ్బంది డి.చెన్నారెడ్డి, డి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది